

మానుకోట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా సుధాకర్

- వైస్‌చైర్మన్ మదన్‌గోపాల్ లోయా



ఇస్లావత్ సుధాకర్



మదన్‌గోపాల్ లోయ

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ 18 మందితో కూడిన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎం.రఘునందన్‌రావు శనివారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. చైర్మన్‌గా సీరోలు మండలం రేకులతండాకు చెందిన ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్‌గా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మదన్‌గోపాల్ లోయాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లుగా ఆవుల కందయ్య, బాదావత్ బిక్కునాయక్, బండి శైలజ, భట్టు నర్సయ్య, సాదనాల వెంకటేశ్వర్లు, తేజావత్ వెంకన్న, దేశెట్టి మల్లయ్య, సయ్యద్ ఖాసీం, సంపంగి సులోచన, బానోత్ రాములు, వ్యాపారవర్గ ప్రతినిధులు వేమిశెట్టి యాకాంబ్రం, జంగాల నర్సింహారావుతో పాటు గుండ్రాతిమడుగు పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, మహబూబాబాద్ ఏడీఏ, మునిసిపల్ చైర్మన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇస్లావత్ సుధాకర్ రేకులతండాలో నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇస్లావత్ లాలు-శాంతిలకు రెండో సంతానం. సుధాకర్ గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పీజీ పట్టాతో గోల్డ్‌మెడల్ సాధించారు. విద్యార్థి దశలో ఎన్‌ఎస్‌యూఐలో పనిచేసిన ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 2010లో మానుకోట రైల్వేస్టేషన్‌లో రైల్‌రోకోలో పాల్గొన్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్ నాయక్ గెలుపు కోసంకృషి చేశారు. వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన మదన్‌గోపాల్ లోయా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ప్రముఖంగా మిర్చి, అపరాలు ఖరీదులు చేస్తారు. వికాస తరంగిణి జిల్లాఅధ్యక్షులుగా ప్రజలకు సేవలందిస్తూ.. రైస్‌మిల్లర్‌గా వ్యాపారం కొనసాగిస్తున్న మహబూబాబాద్‌లో ప్రముఖ వ్యాపారి తండ్రి ఓంనారాయణలోయ కుమారుడైన ఈ మదన్‌గోపాల్ లోయా తండ్రికి వ్యాపార రంగంలో అండగా ఉంటూ ఇంటర్ అనంతరం వ్యాపారం వైపుమొగ్గు చూపారు. కాంగ్రెస్‌లో పార్టీలో క్రియాశీలకపాత్ర పోషించి మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గెలుపు కోసం శ్రమించారు.



నూతన దంపతులను అభినందిస్తున్న సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

మడికొండలో సీఎం రేవంత్‌రెడ్డి

- జంగా రాఘవరెడ్డి కూతురి వివాహానికి హాజరు
- నూతన వధూవరులకు ఆశీర్వాదం
- డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు సైతం
- సీఎం పర్యటన సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు

7





భవన నిర్మాణ కార్మిక పోర్టల్‌లో 'సర్వర్ ఈజ్ డౌన్' అని చూపుతున్న మెసేజ్

రెండు నెలలుగా.. సర్వర్ డౌన్

- పథకాలు అమలు కోసం ఎదురుచూపులు
- అర్హతను కోల్పోతున్న లేబర్స్
- జిల్లా వ్యాప్తంగా 42 వేల మంది
- 60 రోజులవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

భవన నిర్మాణ కార్మికుల నమోదు, రెన్యూవల్, క్లైంలు బంద్

కేసముద్రం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పోర్టల్ రెండునెలల నుంచి పూర్తిగా బంద్ కావడంతో వారికి అందాల్సిన పథకాలకు దూరమయ్యారు. మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, తొర్రూరు డివిజన్ కేంద్రాల్లో సహాయ కార్మిక అధికారి (ఏఎల్‌వో) కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 42 వేలమంది భవన నిర్మాణ కార్మికులు నమోదై ఉన్నారు. కార్మిక శాఖలో అసంఘటిత రంగ కార్మికులకంటే భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులే అధికంగా నమోదై ఉన్నారు. భవన నిర్మాణ రంగంలో పునాది తీసే కూలీలు, తాపీమేస్త్రి, సెంట్రింగ్ ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, పేయింటర్లు, టైల్స్, వడ్రంగి, వెల్డింగ్, వడ్డెర తదితర 36 రకాల పనులు చేస్తున్న కార్మికులు ఉన్నారు. వీరికి తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య కూడా ఈ పోర్టల్ పనిచేయకపోవడంతో చూపడంలేదని కార్మిక శాఖాధికారులు తెలిపారు.



కార్మికులకు అందించే పథకాలు..

రాష్ట్ర కార్మిక శాఖ నుంచి భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా ఆర్థిక సహాయం అందించే పథకాలు అమలవుతున్నాయి. కార్మిక శాఖలో నమోదై ఉన్న కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.6 లక్షలు, సహజ మరణానికి రూ.1లక్ష పరిహారం ఇస్తారు. ఆస్పత్రి ఖర్చులను గరిష్ఠంగా నెలకు రూ.4500 చొప్పున, రోజుకు రూ.300 చొప్పున అందిస్తారు. అంత్యక్రియలకు రూ.30 వేలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు, మహిళా కార్మికులు ప్రసూతి అయితే రూ.30 వేల సహాయాన్ని అందిస్తారు. కృత్రిమ అవయవాల కొనుగోలుకు నిధులను మంజూరు చేస్తారు. ఇవేకాకుండా కార్మికులకు రోజుకు రూ.300 చొప్పు న ఉపకారవేతనం ఇస్తూ నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. భవన నిర్మాణ కార్మికునిగా నమోదు కాని వ్యక్తి పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.50వేలు, అంగవైకల్యానికి రూ.20వేలు పరిహారం ఇస్తారు. ఇవేకాకుండా తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా దుకాణాలు, సంస్థలు, పరిశ్రమలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సం ఘాలు, ట్రస్ట్‌లలో పనిచేస్తూ కార్మిక సంక్షేమ నిధికి జమచేసే కార్మికులకు పథకాలు అమలు చేస్తున్నారు.

పోర్టల్ బంద్..

భవన నిర్మాణ కార్మికుల పథకాలన్నీ 'టీబీవోసీడబ్ల్యూడబ్ల్యూబీ.తెలంగాణ. జీవోవి.ఐఎన్' పోర్టల్ ఆధారంగా చేసుకొని అమలు చేస్తున్నారు. ఇందులో నూతన కార్మికుల నమోదు, రెన్యూవల్, వివిధ రకాల పథకాల కింద పరిహారం, ప్రోత్సాహకాలను అందజేస్తున్నారు. రెండు నెలలుగా ఈ పోర్టల్ ఓపెన్ చేస్తే 'సర్వర్ ఈజ్ డౌన్ ప్లీజ్ చెక్ బ్యాక్ లేటర్' అంటూ సందేహాన్ని చూపుతోంది. జిల్లాల వారీగా కార్మికుల నివేదికలు, ఇతర సమాచారం సైతం ఏమీ కనిపించడంలేదు. దీంతో ఈ మధ్యకాలంలో మృతి చెందిన, ప్రమాదాలకు గురైన వారు, ప్రసూతి అయిన కార్మికులు,

మిగతా 8లో...

కార్మికులకు పథకాలు అమలు కావడంలేదు

ముల్క మురళి, భవన నిర్మాణ కార్మిక సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు



రెండు నెలలుగా పథకాల అమలు కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేరు. మృతి చెందినవారు, ప్రమాదాలకు గురైన వారికి పరిహారం, ప్రసూతి ఆర్థిక సహాయం పొందకుండా ప్రభుత్వం నిలిపివేసింది. అల్పాదాయ వర్గాలైన కార్మికులకు ఆర్థిక సహాయం అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కార్మికుల పథకాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.



చివరి గింజనూ కొనుగోలు చేస్తాం

గోదామును ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

- రైతులు అధైర్య పడొద్దు
- ఐటీడీఏ ద్వారా రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

ములుగు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : వానాకాలంలో రైతులు పండించిన చివరి వడ్లగింజనూ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతులు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌తో కలిసి ములుగులో మంత్రి సీతక్క ఆదివారం పర్యటించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో పాల్‌సాబ్‌పల్లి రోడ్డులో వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదామును ప్రారంభించారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి అవసరమైనన్ని గోదాములను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అధికారులు ప్రణాళికాబద్ధంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటీడీఏ ద్వారా రూ.50 కోట్లతో, పంచాయతీరాజ్ శాఖద్వారా గ్రామాల్లో రోడ్లు నిర్మించడమేకాక మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకుల అర్థంలేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.



పట్టణ భూములకూ పక్కా నక్షాలు

- శ్రీకారం చుట్టిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు
- పైలెట్ ప్రాజెక్టు కింద వర్ధన్నపేట, మహబూబాబాద్ మున్సిపాలిటీలు ఎంపిక
- ఈ రెండింటిలో త్వరలో సమగ్ర భూముల సర్వే
- తేలనున్న ప్రభుత్వ భూములు.. బహిర్గతంకానున్న కబ్జాల బాగోతం

6

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల రద్దీ

దీపావళి పండుగ తర్వాత గమ్యస్థానాలకు పయనం

6

ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి!

- బడ్జెట్‌తో సంబంధంలేని హామీలతో మోసం
- ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు..
- కాంగ్రెస్ పాలనలో చీకట్లు తొలగాయనడం అబద్ధం
- నిర్మల్ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హనుమకొండ టౌన్, నవంబర్ 3 (ఆంధ్రజ్యోతి): సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రజలు ఎగవేతల రేవంత్‌రెడ్డి అని అభివర్ణిస్తున్నారని నిర్మల్ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని వేదబాంకెట్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. బడ్జెట్‌తో సంబంధలేని 420హామీలు ఇచ్చి అమలుచేయకుండా రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మాటలు చూస్తుంటే.. మాయమాటలు చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్‌ను అభాసుపాలు చేసే విధంగా అమలుకు నోచుకొని హామీలిచ్చి రేవంత్‌రెడ్డి పార్టీని తప్పుదోవ పట్టించాడని ఖర్గే వాఖ్యలు ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో చీకట్లు తొలగి వెలుగులు నిండాయని ప్రధానికి బహిరంగ లేఖ రాయడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. ప్రజల్లో వెలుగులు రావడం కాదు.. తన కుటుంబం, కోటరీ, గుత్తేదారుల్లో వెలుగులు వచ్చాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లు తయారైందని అన్నారు. ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించేవిధంగా అవాస్తవాలతో ప్రధానికి లేఖ రాశారన్నారు.

కాంగ్రెస్ హామీల్లో ఏ ఒక్క హామీ అమలుచేసినట్లు ఒప్పుకున్నా.. బహిరంగ చర్చకు రావాలని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. వరంగల్ గడ్డ సాక్షిగా రాహుల్‌గాంధీని తీసుకువచ్చి రైతు డిక్లరేషన్‌తో రాష్ట్ర రైతాంగానికి హామీ ఇచ్చి 11 నెలలైనా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయడం లేదన్నారు. యువ డిక్లరేషన్ పేరుతో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి గద్దెనెక్కి 10శాతం కూడా నింపలేదన్నారు. వృద్ధులకు పెన్షన్ రూ.2000 నుంచి రూ.4000 వరకు పెంచుతానని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. రాష్ట్రంలోని వృద్ధులకు ఒక్కొక్కరికి 11నెలల నుంచి రూ.22,000 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందన్నారు. సోనియాగాంధీ జన్మదినం రోజు మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పారని, ఆపై ఆర్థిక మంత్రి డబ్బులు ఇవ్వలేమని చెప్పారని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అని చెప్పి ఆయా వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. వరి కోతలు పూర్తవుతున్నప్పటికీ రైతాంగంపట్ల ఈ ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. డిసెంబర్ 7న అభయహస్తంను చట్టబద్ధత చేస్తానని చెప్పి మళ్లీ డిసెంబర్ వచ్చినా చట్టబద్ధతకు జాడే లేదన్నారు. అభయహస్తం.. భస్మాసుర హస్తం, కపట హస్తం, కుటిల హస్తంగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అరాచకం బాగా పెరిగిపోయిందన్నారు. సీఎంకు, మంత్రుల మధ్య సఖ్యత లేదని, పొంగులేటికి, రేవంత్‌రెడ్డికి పదవీ గండాలు పొంచి ఉన్నాయన్నారు. ఈడీ విచారణ పూర్తైన తర్వాత పొంగలేటి పరిస్థితి ఏంటో చూడాలన్నారు. తనకు ఉన్న సమాచారం మేరకు ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు విలేకరుల అడిగిన ప్రశ్నలకు మహేశ్వర్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, తోపుచర్ల మధుసూదన్, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

సమాచారం

పగిలిన మిషన్ భగీరథ పైపులైన్

- తాగునీటి సరఫరాకు 3 రోజుల పాటు అంతరాయం
- మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్ వద్ద మిషన్ భగీరథ 900 ఎంఎండబ్ల్యూఎస్‌పీ పైపులైన్ పగలడంతో పట్టణానికి సుమారు రెండు నుంచి మూడురోజుల వరకు తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ పట్టణానికి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేసే ప్రధాన పైపులైన్ పగలడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని చెప్పారు. తక్కువ మోతాదులో నీటి సరఫరా జరుగుతుందని మిషన్ భగీరథ అధికారులు తెలిపారని, త్వరితగతిన పైపులైన్‌ను సరిచేసి యధావిధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సహకరించాలన్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ టీడీపీ అడహక్ కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతం కోసం పార్లమెంట్ పూర్తిస్థాయి అడహక్ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిని నర్సింహులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 సంవత్సరానికి గాను పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకు మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పూర్తిస్థాయి అడహక్ కమిటీని నియమించినట్లు చెప్పారు. కన్వీనర్‌గా కొండపల్లి రాంచందర్‌రావు, కమిటీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, భూక్య సునీత, సుతారపు వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్‌వ్యాస్, అడుప నర్సింగరావు, వేముల సూర్యప్రకాశ్‌రావు, యానాల అనంతరెడ్డి, ఉప్పు లూరి రాకేష్, ముద్రగడ వంశీ, అలుమరెడ్డి కృష్ణారెడ్డి, తాతా మాధవీలత, పోటు రంగారావు, పట్టెం నారాయణ, చలపతిరావు, కొడాలి శ్రీనివాస్, అజీమ్, దరావత్ వెంకటేష్‌నాయక్, వేములపల్లి నాగేశ్వర్‌రావును కలిపి మొత్తం 19 మందితో అడహక్ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. సభ్యత్వ నమోదును బట్టి కమిటీలో మార్పులు.. చేర్పులు ఉంటాయని పేర్కొన్నారు.

వర్గీకరణ అంటూ వస్తే.. రాళ్లతో తరిమికొట్టండి

జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



గూడూరులో పాదయాత్ర నిర్వహిస్తున్న పిల్లి సుధాకర్, బృందం సభ్యులు

గూడూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ అంటూ.. ఏ నాయకుడైనా గ్రామాల్లోకి వస్తే వారిని రాళ్లతో తరిమికొట్టాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ.. జాతీయ మాల మహానాడు (జేఎంఎం) ఆధ్వర్యంలో అక్టోబరు 25న భద్రాచలం నుంచి ప్రారంభమైన మాలల మహా పాదయాత్ర 10వ రోజు ఆదివారం గూడూరు మండలకేంద్రానికి చేరుకుంది. గూడూరులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు బానిసలు కాదని, రాజులుగా బతికారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో గ్రామాల్లో అన్నదమ్ముల్లా కలిసుండే మాల, మాదిగల మధ్య పాలకులు చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. రాజ్యాధికారానికి చేరువవుతున్న దళితుల, మధ్య చిచ్చు పెట్టి వారిని రాజ్యాధికారానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. బీజేపీ కనీసం దళితులను మనుషులుగా కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మనువాదుల చేతిలో కీలుబొమ్మగా మారిన మందకృష్ణ మాదిగ భుజాలపై బీజేపీ ప్రభుత్వం తుపాకి పెట్టి మాలలను కాల్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సుప్రీం కోర్టులో వర్గీకరణపై తీర్పు చదవకముందే రాష్ట్ర అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణపై ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసమని పిల్లి సుధాకర్ ప్రశ్నించారు. మాలల మంచితనాన్ని చేతకానితనంగా చూస్తే ఊరుకునేది లేదన్నారు. గతంలో మాలలతో పెట్టుకున్న పాలకుల కుర్చీలు కదిలిపోయాయని గుర్తు చేశారు. పాదయాత్ర ముగింపు రోజు డిసెంబరు 1న హైదరాబాద్‌లో జరుపతలపెట్టిన మాలల మహాసంగ్రామ సభకు మాలలు పెద్దఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, చీదురు హరీష్, బెజ్జం రమేష్, చీదురు వెంకన్న, నదువాల వీరస్వామి, నాగెల్లి వెంకన్న, సదువాల యాకస్వామి, బ్యాగరి వెంకటస్వామి, గుమ్మడి సుధాకర్, సింగడాల వీరస్వామి, ఎడ్ల రమేష్, వివిధ గ్రామాల మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో దగ్ధమవుతున్న మొబైల్ క్యాంటీన్ వాహనం

మొబైల్ క్యాంటీన్ వాహనం దగ్ధం

మహబూబాబాద్ రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై టిఫిన్ మొబైల్ క్యాంటీన్ వాహనం దగ్ధమైన ఘటన మహబూబాబాద్‌లోని నర్సంపేట బైపాస్‌లో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు గాజుల ప్రవీణ్ ఇచ్చిన సమాచారం మేరకు. అనంతారంకు చెందిన గాజుల ప్రవీణ్ టిఫిన్ బండి నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం నర్సంపేట బైపాస్‌రోడ్డులో టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన సమయంలో గ్యాస్‌లీకై ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. వాటిని స్థానికులు వాటిని ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి అప్పటికే పూర్తిగా వాహనం దగ్ధమైంది. దీంతో తనకు రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పెద్దవంగర, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన పెద్దవంగర మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం. మండల కేంద్రానికి చెందిన జలగం యాకయ్య ద్విచక్రవాహనంపై మండల కేంద్రం నుంచి తొర్రూరు వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో జనగామ నుంచి తొర్రూరు వైపు వెళ్తున్న లారీ వెనుక భాగాన్ని ద్విచక్రవాహనం ఢీకొట్టాడు. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న జలగం యాకయ్యకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు. దీనిపై స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ వివరణ కోరగా ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సెకండరీ గ్రేడ్ టీచర్లపై పనిభారం తగ్గించాలి

ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మాడుగుల పర్వత్‌రెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సెకండరీ గ్రేడ్ టీచర్లపై పనిభారం తగ్గించాలని ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాడుగుల పర్వత్‌రెడ్డి, జి.సదానందంగౌడ్ అన్నారు. హనుమకొండలో కామగోని రాంబాబు అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకొర సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్న ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లపై పనిభారం ఎక్కువగా ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల పనివేళలు 1 గంట భోజ న విరామంతో కలుసుకొని 7గంటల పనివేళలు మాత్రమే ఉండాలని విద్యా హక్కు చట్టం సూచిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షకులైన జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాల టైం టేబుల్స్ పాటించాలని, ప్రాథమిక పాఠశాల పనివేళలు పెంచుతూ ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా విద్యాహక్కు చట్టం ప్రకారం పనివేళల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య రవి, సాంబయ్య, రమేశ్, సుధాకర్‌రెడ్డి, మధులిమాయే, నాగరాజు, మధు సూదన్, సతీష్ కుమార్, గణేష్, తిరుపతి, విద్యాసాగర్, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పర్వత్‌రెడ్డి



WANTED TEACHERS

★ High School : Hindi, Social Coputer Operator, New Vision School Near Girnibavi (Vill) Laknepally (Mdl), Narsampet. Cell : 9550633624, 9849464761

AJW-199406

WANTED PHARMACIST

★ Wanted Pharmacists with PCI Certificate Holders (FEMALE & MALE) and B.Sc Nursing Staff & GNM Staff to work in HNK. Cont : 9000505091, 8309675303

AJW-7622

WANTED

★ ఖాజీపేట, దర్గా రోడ్‌లో ప్రముఖ కొరియర్ సంస్థ Delivery Ltd. లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం : 18-25వేలు సం॥ప్ర॥ 9848712360, 8008342487

AJW-199387

WANTED

★ భవాని ఖార గొర్రెకుంటలో పని చేయడానికి లైవ్ SALES MANS కావలెను. Cont : Call Timings : 10 am to 6pm. Cont : 8498058893

AJW-5535

WANTED

★ లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నిచర్ షాప్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ సేల్స్ మార్కెటింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సం॥ప్ర॥08702454889, 9347881523

AJW-199042

శ్రీకర హాస్పిటల్

★ శ్రీకర హాస్పిటల్ (HYD) ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అభిషేక్ ఐర్లీ గారు నవంబర్ 3వ తేదీ ఆదివారం హన్మకొండలోని అభయ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు. సెల్ : 9494569591

AJW-199388

అడ్మిషన్లకై సంప్రదించండి

★ నర్సింగ్ స్త్రీలు/పురుషులు, మెడికల్ ల్యాబ్ ఆపరేషన్ థియేటర్ (D.M.L.T) అనస్థీషియా అప్తాల్మిక్ రేడియో గ్రాఫీ అడ్మిషన్లకై సంప్రదించండి. సం॥ప్ర॥ 9177631014.

AJW-198343

HOUSE FOR SALE

★ కేవలం రూ. 2లక్షలకు EMI పద్ధతిలో 121 గజాల స్థలం (ములుగు జిల్లాలో) సం॥ప్ర॥ 7893689941

AJW-199390

HOUSE FOR SALE

★ వరంగల్, శివనగర్, ఏకశిల స్కూల్ దగ్గర, H.NO.16-4-1141, G+1, 330 గ.లు EAST/NORTH Road గల ఇల్లు అమ్మబడును. సంప్ర.8374975739

AJM-12516

PLOT FOR SALE

★ హన్మకొండ, కంచరకుంట సేయింట్ పాల్స్ స్కూల్ సమీపంలోని 110 గ॥ ఖాళీ స్థలం అమ్మబడును. సం॥ప్ర॥ 8008144498

AJW-199392

LOSS OF DOCUMENT

★ I, SYED MUNEER, S/o. SYED AMANULLA, R/o. H.no.2-3-118, Fish Market, Mahabubabad, Mahabubabad Dist., have lost the Original Documents bearing No.11649/2019, Vide Receipt No.574/2024, while was going to Xerox Center Mahabubabad Town. If anyone is found, please inform me at the above address and Cont :9885889832

AJW-199412

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్, కలెక్టర్ దివాకర

ములుగు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యావ్యవస్థను బలోపేతం చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. తెలంగాణ విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ములుగులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌తో కలిసి మంత్రి ఆదివారం సందర్శించారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. చన్నీటి స్నానంతో విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకొని సోలార్ హీటర్ల ఏర్పాటుకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. 16ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పాలనలో ఇది సాధ్యమైందన్నారు. గురుకులాలను ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న గత పాలకులు సొంత భవనాలను నిర్మించలేదని విమర్శించారు. దీంతో అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని వెల్లడించారు. చిన్నతనంలో తాను, ఎంపీ బలరాంనాయక్ హాస్టళ్లలో ఉండి చదువుకున్నామని, విద్యార్థి దశ మరపురానిదని గుర్తుచే సుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో కాస్మెటిక్, డైట్ చార్జీలు పెరిగాయని, హాస్టళ్లలో సదుపాయాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్. దివాకర, ఆర్డీవో వెంకటేశ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, గురుకులం ప్రిన్సిపాల్ నర్మద తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం



కేసముద్రం వూషూ పోటీలను ప్రారంభిస్తున్న జడ్జి శ్రీనివాస్



బాస్కెట్‌బాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్

కేసముద్రం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని ఖమ్మం జిల్లా సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండో రోజు ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) తెలంగాణ సౌజన్యంతో ఆ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్, సేయింట్ జాన్స్ స్కూల్లో వూషూ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మారగాని శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపుఓటములతో మానసిక దృఢత్వం వస్తుందని, తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించే శక్తిసామర్థ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ఎంతో మంది చదువుతోపాటు క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని తమ క్రీడలో నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పీజీహెచ్‌ఎంలు బండెల రాజు, బండారు నరేందర్, నిర్వాహకులు రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు ముగింపు.. హాజరు కానున్న ఎస్పీ

కేసముద్రం స్టేషన్ జడ్పీ, సేయింట్ జాన్స్ స్కూల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్, వూషూ పోటీలు సోమవారం ముగియనున్నాయి. ఈ క్రీడలకు రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుంచి బాస్కెట్‌బాల్ 17 ఏళ్ల, వూషూ 17, 19 ఏళ్ల విభాగాల్లో 20 చొప్పున 60 టీంల నుంచి 720 మంది క్రీడాకారులు హాజరయ్యారు. శనివారం రాత్రి నుంచే ఫ్లడ్ లైట్ల వెలుతురులో డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహిస్తుండడంతో ఆదివారం రాత్రి వరకు సెమీ ఫైనల్స్ పూర్తయ్యాయి. సోమవారం ఉదయం ఫైనల్స్ నిర్వహిస్తామని, అనంతరం ముగింపు వేడుకలకు జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బీసీ గణన పారదర్శకంగా నిర్వహించాలి

మెపా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్

వరంగల్ ఎడ్యుకేషన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): బీసీ కుల, సామాజిక, ఆర్థిక గణనను సమర్థవంతంగా నిర్వహించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జగన్‌మోహన్ ముదిరాజ్ అన్నారు. హనుమకొండలోని మెపా రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా బీసీ కులాల ప్రజలు వెనుకబడి ఉన్నారని, వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బీసీ కులాల్లో అత్యధిక జనాభా కలిగిన సామాజికవర్గం ముదిరాజ్ అని పేర్కొన్నారు. ఈ సర్వే ఆధారంగానే ఇక మీదట ప్రభుత్వ పథకాలు వర్తింపజేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సర్వే అధికారులకు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని చెప్పారు. మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. విద్య ఉద్యోగాల్లో, ఉపాధి అవకాశాల్లో ముదిరాజ్ బిడ్డలు ముందువరుసలో ఉండాలన్నారు. సమావేశంలో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సంజీవ్ కుమార్, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, ఈరబోయిన వినోద్ ముదిరాజ్, పోలు శ్రీనివాస్, దండు చిరంజీవి, చిరుత వెంకటేశ్వర్లు, పెండ్యాల కృష్ణ, నూనె శివ, కొలిమి ప్రభాకర్, బోయిని సత్యనారాయణ, వంచర్ల వేణుగోపాల్, దేవర రవీందర్, బోయిని రవీందర్, పులి సదానందం, కూతురు రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ ముదిరాజ్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ

దీపావళి పండుగ తర్వాత గమ్యస్థానాలకు పయనం



ప్రయాణికులతో రద్దీగా ఉన్న మానుకోట ఆర్టీసీ బస్టాండ్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : చీకటిని పారద్రోలి తారాజువ్వల వెలుగులు జిమ్మే దీపావళి పండుగకు స్వస్థలాలకు వచ్చిన వారంతా తమ గమ్యస్థానాలకు బయలు దేరడంతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా ప్రయాణికులతో నిండిపోయింది. బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సు వచ్చిందంటే చాలు నిమిషాల్లో నిండి పోతోంది. అక్టోబరు 31 దీపావళి పండుగ ఉండడంతో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలకు 30, 31 తేదీల్లో విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో అక్టోబరు 31, నవంబరు 1 తేదీల్లో సెలవులు ఇచ్చారు. హైదరాబాద్, విజయవాడ, వరంగల్ తదితర పట్టణాల్లో విద్యనభ్యసించే విద్యార్థులు, ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు, అత్తగారిళ్ల నుంచి పుట్టినింటికి మహిళలు దీపావళి పండుగకు గ్రామాలకు వచ్చారు. అక్టోబరు 31న దీపావళి పండుగ, నవంబరు 1న నోములు, వ్రతాలు జరుపుకున్నారు.

2న శనివారం, 03న ఆదివారం సెలవు దినం కావడంతో తిరిగి సోమవారం పిల్లలు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే విధంగా దీపావళి పండగకు తమ తమ సొంత గ్రామాలకు వచ్చిన వారంతా ఆదివారం తిరిగి గమ్యస్థానాలకు బయలు దేరారు. మరో పక్క ఇతర ప్రాంతాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులను సైతం తల్లిదండ్రులు పంపించేందుకు రావడంతో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం, ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో నిండిపోయాయి.

ట్రైకార్ నిధులు విడుదల చేయాలి

గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సాయి

వెంకటాపురం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రూ.265 కోట్ల పెండింగ్ నిధులను 32,122 మంది లబ్ధిదారులకు గిరిజన కార్పొరేషన్ ద్వారా అందించాల్సి ఉందన్నారు. ఆ నిధులు పక్కదోవ పడుతున్నా గిరిజన ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, లేనట్లయితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సూర్యం, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన వారికి సన్మానం



పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులను సత్కరిస్తున్న సీపీ

హనుమకొండ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలు అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించిన పోలీసులు స్ఫూర్తిదాయకం అని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించారు. పోలీసు విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులను ఘనంగా సత్కరించారు. శనివారం వరంగల్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్ఎస్ఐ అబ్దుల్ ఖయ్యూమ్, ఎస్ఐ గణపతి, ఏఎస్ఐలు సాంబయ్య, రుషేంద్రమణి, నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీ ఆర్ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీధర్, ఆర్ఎస్ఐ సాయి కిరణ్‌తో పాటు పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డు ఉద్యోగి ఆత్మహత్య

గిర్మాజిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి రిటైర్డు ఉద్యోగి కుసుమ కాంతయ్య (74) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆదివారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. వరంగల్ జీఆర్‌పీ సీఐ సురేందర్ తెలిపిన ప్రకారం.. భూపాలపల్లికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి కుసుమ కాంతయ్య అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో జీవితంపై విరక్తి చెంది వరంగల్ రైల్వేస్టేషన్ - అండర్ బ్రిడ్జి వద్ద సికింద్రాబాద్ వెళ్తున్న రైలు కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వద్ద లభించిన సెల్‌ఫోన్, ఆధార్ కార్డు ఆధారంగా మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చినట్లు పేర్కొన్నారు. ఎంజీఎం మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి కాంతయ్య మృతదేహాన్ని కుమారులు కృష్ణమోహన్, చంద్రశేఖర్‌కు అప్పగించామన్నారు. హెడ్ కానిస్టేబుల్ పి. రాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేందర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ములుగు కలెక్టరేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలంలోని దేవగిరిపట్నం జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థి మామిడి అరవింద్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి అరవింద్‌ను హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు, డీఎస్‌ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు ప్రతాప్‌రెడ్డి అభినందించారు. అనంతరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన హాకీ క్రీడల్లో అరవింద్ ప్రతిభ కనబర్చాడని తెలిపారు. ఈనెల 5 నుంచి 7 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటాడని అన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



విద్యార్థి అరవింద్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పట్టణ భూములకూ పక్కా నక్షాలు

- శ్రీకారం చుట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- పైలెట్ ప్రాజెక్టు కింద వర్ధన్నపేట, మహబూబాబాద్ మున్సిపాలిటీలు ఎంపిక
- ఈ రెండింటిలో త్వరలో సమగ్ర భూముల సర్వే
- తేలనున్న ప్రభుత్వ భూములు.. బహిర్గతం కానున్న కబ్జాల బాగోతం

హనుమకొండ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణ భూములకు పక్కాగా లెక్కలుండేలా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. సాగు భూములకు నక్షా పటాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భూములకు సరిహద్దులు, దారులు, బావులు, సర్వే నెంబర్లు ఇలా సమాచారం అంతా ఆ నక్షా పటాల్లో ఉంటుంది. నక్షా పటాల ఆధారంగానే సాగు భూముల సర్వే నిర్వహిస్తుంటారు. పట్టణాలకు సైతం నక్షా పటాలు రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇందులో భాగంగా పట్టణాలకు సైతం నక్షా పటాలు రూపొందించేలా చర్యలు చేపట్టాయి.

ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 100 పట్టణాలకు నక్షా రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. అందులో రాష్ట్రం నుంచి ఎనిమిది పట్టణాలుండగా, ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి రెండు మున్సిపాలిటీలు వర్ధన్నపేట, మహబూబాబాద్ ఉన్నాయి. వీటిని పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మిగతా పట్టణాల్లో మిర్యాలగూడ, జగిత్యాల, మణుగూరు, జడ్చర్ల, (బాదెపల్లి మున్సిపాలిటీ) హుస్నాబాద్, కొడంగల్ ఉన్నాయి.

ప్రాపర్టీ కార్డులు

సర్వే ఆఫ్ ఇండియా, పురపాలిక భూమి కొలతలు, దస్త్రాల నిర్వహణ, రెవెన్యూశాఖల అధికారులు సంయుక్తంగా పైలెట్ ప్రాజెక్టును చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్షా) కింద పట్టణాలకు నక్షాలను రూపొందిస్తారు. ప్రతి ఇల్లు, ఆస్తిని పక్కాగా సర్వే చేయనున్నారు. అక్షాంశాలు, రేఖాంశాలతో ఆస్తుల హద్దులు గుర్తించి వాటి విస్తీర్ణాలను డిజిటల్ పద్ధతిలో నిక్షిప్త పరుస్తారు.

అనంతరం ఇల్లు లేదా ఆస్తికి 'ప్రాపర్టీ కార్డులు' అందచేజేస్తారు. వచ్చే డిసెంబరు నాటికి పైలెట్ సర్వే పూర్తిచేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఉమ్మడి జిల్లాలో ఎంపిక చేసిన వర్ధన్నటపే, మహబూబాబాద్ పురపాలికల పరిధిలోని భూములను సమగ్రంగా సర్వే చేయనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు అందాల్సి ఉందని అంటున్నారు.

తేలనున్న భూముల వివరాలు

ఈ సర్వే ద్వారా వర్ధన్నపేట, మహబూబాబాద్ పురపాలిక పరిధిలోని ప్రభుత్వ స్థలాలకు సంబంధించి విస్తీర్ణాలు, వాటి హద్దులను అధికారులు గుర్తించనున్నారు. ఇప్పటివరకు అన్యాక్రాంతమైన భూముల వివరాలు తేలనున్నాయి. ఈ రెండు పురపాలిక పరిధిలో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటల భూ వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. మురికి వాడలు, బస్తీలు, కాలనీల్లోని చిన్నచిన్న ఇళ్ల స్థలాలకు సైతం పటాలు రూపొందించనున్నారు. తొలుత రాష్ట్రంలో ఎంపిక చేసిన పట్టణాల్లో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సర్వే ఆఫ్ ఇండియా డ్రోన్లతో ఛాయాచిత్రాలు రూపొందిస్తోంది. అనంతరం వాటి పరిశీలన పూర్తి చేసి క్షేత్ర స్థాయిలోసర్వే చేయనున్నారు. పురపాలక సంఘాల్లోని ప్రభుత్వ స్థలాల గుర్తింపు అనంతరం అవి భూనిధిగా ఉపయోగపడనున్నాయి. ఆక్రమణలూ తేలనున్నాయి. అయితే 1/70 చట్టం పరిధిలోని పురపాలికలో భూములు కొని నివాసముంటున్న గిరిజనేతరుల ఇళ్లు, ఇస్తులకు ప్రాపర్టీ కార్డులు ఎలా జారీ చేస్తారనే విషయంపై స్థానికుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గిరిజనేతరులు కొన్ని భూములకు బ్యాంకులు సైతం రుణాలివ్వడం లేదు.

ఈ సర్వే ద్వారా ప్రభుత్వమే ప్రాపర్టీకార్డులు జారీ చేసి వాటి ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వర్ధన్నపేట, మహబూబాబాద్ మున్సిపాలిటీలు 1/70 చట్టం పరిధిలోకి రావు. కనుక ఇబ్బందులు తలెత్తే అవకాశం లేదు.



మానుకోట మునిసిపాలిటీ కార్యాలయం


రామప్ప దేవాలయం

రామప్ప ద్వీపం.. నీటి మూటేనా ?

ఐలాండ్‌లో భారీ శివలింగం జాడెక్కడ ?

» పర్యాటకశాఖ మంత్రి చెప్పినా పట్టింపేదీ?
» అధికారుల తీరుపై పర్యాటకుల ఆగ్రహం


రామప్ప ద్వీపంలో ఏర్పాటు చేసే నమూనా

వెంకటాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రామప్పలో ద్వీపం ఏర్పాటును పర్యాటక శాఖ పట్టించుకోకపోవడంతో ఆ హామీ నీటి మూటగానే మిగిలిపోయింది. సాక్షాత్తు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కోరినా పర్యాటక శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ స్థాయి లో రామప్పకు ప్రాచుర్యం తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి అధికారుల సహకారం లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాస్కి స్కీం అనే ప్రోగ్రాంలో భాగంగా రామప్ప సర్కిల్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారే ప్రమాదం ఉందని పర్యాటకులు భావిస్తున్నారు.

ద్వీపంలో ఏర్పాటు చేసేవి ఇవే..

రామప్ప సరస్సు ద్వీపంలో 4వేల రకాల ఔషధ మొక్కలు పెంచాలని, పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలని నిర్ణయించినా ఫలితం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలాగే అక్కడే ధ్యాన మందిరం కూడా నిర్మాణం చేపట్టాలని, ఇక చెరువు కట్టపైకి కనిపించేలా భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేయాలని వాటితో ఆధ్యాత్మిక కళ సంతరించుకునే డీపీఆర్ తయారు చేశామన్న మాటలు ఉత్తి మాటలుగానే మిగులుతున్నాయని పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ద్వీపంలోనే అన్ని రకాల ఆహారాలు లభించేలా రిసార్ట్స్, హోటళ్లు, విశ్రాంతి గదులను ఏర్పాటు ఇప్పటికీ అమలు కాకపోవడంలో ఆంతర్యమేమిటని పర్యాటకులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఆగస్టు 21న స్థానిక మంత్రి సీతక్కతో కలిసి రామప్ప పర్యటనకు వచ్చిన సందర్భంలో వెల్లడించారు. 10 లేదా 20 రోజుల్లో రామప్పకు సంబంధించిన పూర్తి నివేదిక తయారు చేసి సమర్పించాలని పేర్కొన్నారు.

ఎన్నో అనుకున్నాం కానీ, రామప్పలో ఏదీలేదు..

రామప్పలో పిల్లల ఆహ్లాదం కోసం ఓ ప్రత్యేక పార్కు ఏర్పాటు చేయాలని సంకల్పించారు. కానీ.. దీని అమలు సంవత్సరాలు గడుస్తున్నా నోచుకోవడం లేదు. రిసార్ట్స్ హోటళ్లు, మానసిక ఉల్లాసం పెంపొందేలా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పర్యాటకులు నష్టపోతున్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో చోటు సంపాదించినా అదే స్థాయిలో అభివృద్ధి జరుగకపోవడం పట్ల తీవ్ర సంతృప్తి వ్యక్తమవుతోంది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా పర్యాటకశాఖ అధికారుల తీరు ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల అలసత్వం..!

మంత్రి చెప్పినా పర్యాటక శాఖ అధికారులు మాత్రం అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇంతవరకు సమర్పించకపోవడంతో పర్యాటకులు విమర్శలు చేస్తున్నారు. ఐలాండ్‌తో పాటు రోప్‌వే కూడా ఏర్పాటు చేయాలనే విషయాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు. అధికారులు రామప్ప సమగ్ర నివేదిక సమర్పిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిస్తే నిధులు వెంటనే మంజూరయ్యే అవకాశం ఉందని పర్యాటకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


బతుకమ్మలతో తరలి వస్తున్న మహిళలు

పూల వనంలా సీతంపేట

» వైభవంగా దీపావళి బతుకమ్మ వేడుకలు
» ముగిసిన మూడు రోజుల సంబరం
» పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతకాని కులస్థులు


చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న యువతులు

హసన్‌పర్తి, నవంబర్ 3 (ఆంధ్రజ్యోతి): హసన్‌పర్తి మండలం సీతం పేట గ్రామంలోనే వినూత్నరీతిలో నేతకాని కులస్తులు మూడు రోజుల పాటు నిర్వహించుకునే దీపావళి బతుకమ్మ వేడుకలు ఆదివారం వైభవం గా ముగిశాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో గ్రామంలోని నేతకాని కులస్తులంతా కుటుంబసభ్యులతో కలిసి ఊరేగింపుగా చెరువు గట్టుకు తరలిరావడంతో సీతంపేట గ్రామం పూల వనంలా తలపించింది. మహిళలు బతుకమ్మలను నెత్తిన ఎత్తుకొని పురుషులు కోలాటమాడుతూ పాటలు పాడుతూ నిర్వహించిన ఊరేగింపు ఆకట్టుకుంది. అనంతరం మహిళలంతా చెరువు గట్టున చేరి బతుకమ్మలను ఒక్క చోట చేర్చి చుట్టూ తిరుగుతూ ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజామూ యే చందమామ.. అంటూ బతుకమ్మ పాటలతో సంబురంగా గడిపారు. అనంతరం బతుకమ్మతో తీసుకువచ్చిన గౌరమ్మ (పసుపు ముద్ద)ను మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. రకరకాల పిండి పదార్థాలతో కూడిన తీపి పదార్థాలు (సద్దిని) ఒకరికొకరు తినిపించుకొని బతుక మ్మలను చెరువులో నిమజ్జనం చేయడంతో మూడురోజుల నేతకాని కులస్తుల దీపావళి బతుకమ్మ వేడుకలు ముగిశాయి.

బతుకమ్మను ఎత్తుకున్న ఎమ్మెల్యే నాగరాజు

నేతకాని కులస్తుల దీపావళి బతుకమ్మ సందర్భంగా మహిళల తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో నిర్వహించిన ఊరేగింపులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో పాటు ఎమ్మెల్యే బతుకమ్మను నెత్తిన ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట కిసాన్ జిల్లా అధ్యక్షుడు పిం గిళి వెంకట్రాం నర్సింహారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ తంగెళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జాడి రాజీవ్‌గాంధీ, తోకల జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనగాం శరత్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బండారి రజితా చేరాలు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, నేతకాని కుల పెద్దలు ఉన్నారు.


బతుకమ్మ ఎత్తుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మడికొండలో సీఎం రేవంత్‌రెడ్డి


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు


సీఎంకు స్వాగతం పలుకుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా


హెలీప్యాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ప్రావీణ్య

» జంగా రాఘవరెడ్డి కూతురి వివాహానికి హాజరు
» డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు సైతం..

హనుమకొండ/మడికొండ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ జంగా రాఘవరెడ్డి కూతురి వివాహానికి హాజరయ్యారు. నూతన దంపతులు డాక్టర్ నిఖితారెడ్డి - డాక్టర్ అవినాష్‌లకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆశీర్వదించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా వివాహానికి హాజరై నవదంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం ఉదయం 11.20 గంటలకు హెలీక్యాప్టర్‌లో మడికొండకు చేరుకున్నారు. మడికొండలోని సెయింట్ పాల్ స్కూల్ గ్రౌండ్ సమీపం లోని హెలీప్యాడ్‌లో దిగారు. హెలీప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరా జు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, మేయర్ గుండు సుధా రాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందచేశారు. అనంతరం సీఎం అక్కడి నుంచి సత్యసాయి గార్డెన్ హాల్‌లోని వివాహ వేదిక వద్దకు చేరుకున్నారు. జంగా రాఘవరెడ్డి దంపతులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు. వివాహ వేదిక వద్దకు తీసుకువెళ్లారు. నూతన దంపతులను పరిచయం చేశారు. నూతన వధూవరులు డాక్టర్ నిఖితారెడ్డి, డాక్టర్ అవినాశ్ రెడ్డిలకు సీఎం పుష్పగుచ్ఛాలు అందజేసి ఆశీర్వదించారు. అభినందనలు తెలియజేశారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కొత్త దంపతులను ఆశీర్వదించారు. ఇక్కడ పెళ్లి మండపం వద్ద ముఖ్యమంత్రి 20 నిమిషాలు గడిపారు. అనం తరం రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, మంత్రులు ఉదయం 11.40 గంటలకు హెలీక్యాప్టర్‌లో హైదరాబాద్‌కు తిరిగి వెళ్లిపోయారు. కాగా, సీఎం రాక సంద ర్భంగా మడికొండలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. హెలీప్యాడ్, వివాహ వేదిక సత్యసాయి గార్డెన్ వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు.



ఏనుగులు, గుర్రాల నీళ్ల తొట్టి

కాకతీయుల రాతి ఆనవాళ్లు

ఖిలావరంగల్ మధ్యకోటలో కాకతీయ రాజులకాలం నాటి రాయిని తొలచి చేసిన భారీ నీళ్ల తొట్టి పర్యాటకులను ఆశ్చర్య పరుస్తోంది. క్రీ.శ. 11వ శతాబ్దం నుంచి 13వ శతాబ్దం వరకు కాకతీయ రాజులు పరిపాలించిన కాలంలో గణపతిదేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుడు తదితర రాజులు ఖిలావరంగల్ కోటను రాజధానిగా చేసుకొని పరిపాలించారు. వారి కాలంలో యుద్ధాల కోసం సైనికులతో పాటు ఏనుగులు, గుర్రాలను పెంచేవారు. సైనికులకు యుద్ధం నేర్పేవారి కోసం కత్తికోట, ఏనుగులు, గుర్రాలను కట్టేసేందుకు గుర్రపుశాలలు ఖిలావరంగల్ మధ్యకోటలో ఉన్నాయి. ఏనుగులు, గుర్రాలకు నీళ్లను పెట్టేందుకు ఖిలావరంగల్ కోటలో 10మీటర్ల పొడవు, 1 మీటర్ వెడల్పుతో రాయిని తొలిచి అందులో లోతుగా నీళ్లతొట్టిని ఏర్పాటు చేశారు. దానిలో నీళ్ల నింపడంతో ఏనుగులు, గుర్రాలు అందులోని నీటిని తాగి దాహార్తిని తీర్చుకునేవని పూర్వీకులు తెలుపుతున్నారు. ఇలాంటి నీళ్ల తొట్టిలు ఖిలావరంగల్‌కోటలోని పలుప్రదేశాల్లో కనిపిస్తుంటాయి. కాగా, దానిని ఖిలావరంగల్ మధ్యకోటలోని మ్యూజియం ముందు భారీ రాతితో చేసిన నీళ్ల తొట్టిని పర్యాటకులు, సందర్శకులు తిలకించేందుకు ఇక్కడ ఏర్పాటు చేశారు. 10 మీటర్ల పొడవు, 1 మీటర్ వెడల్పు గల భారీ నీళ్ల తొట్టిని చూసి దేశ, విదేశాల నుంచి వచ్చిన పర్యాటకులు ఔరా.. ఇంత భారీ (పెద్ద) నీళ్ల తొట్టి అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. - ఖిలా వరంగల్(ఆంధ్రజ్యోతి)


పైప్‌లైన్ లీకేజ్‌తో ఎగసి పడుతున్న నీరు

ఉవ్వెత్తున ఎగిసిన నీరు

» 100 అడుగుల పైనే.. » దేవాదుల పైప్‌లైన్ లీక్

శాయంపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోగంపల్లి శివారులో ఆదివారం తెల్లవారుజామున దేవాదుల పైప్‌లైన్ లీకైంది. దీంతో గంటల తరబడి సుమారు 100 అడుగుల పైన నీరు ఎగసిపడింది. ఈ క్రమంలో నీరు పక్కనే ఉన్న వరిపంటలలోకి చేరింది. చలివాగు నుంచి ధర్మసాగర్‌కు వెళ్లే దేవాదుల ఫేజ్-2 పైప్‌లైన్ లీకేజీ అయిందని స్థానిక రైతులు సంబందిత అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో మోటార్‌లను నిలిపివేసి, పక్కనున్న కుంటలోకి నీటిని మళ్లించారు. కోతకు వచ్చిన తమ వరిపంటలలోకి భారీగా నీరు చేరిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే విద్యుత్ లైన్‌లు ఉన్నాయని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉన్నతాధికారులు సందర్శించి, లీకేజ్‌కి గల కారణాలను విశ్లేషించి, తగిన మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

గోదావరి.. నమోస్తుతే..

» సర్వపాప హరిణి.. ముక్తి ప్రసాద కల్పవల్లి..
» త్రివేణి సంగమంలో నిత్యం పూజలు
» కార్తీక మాసంలో భక్తుల రద్దీ


గోదావరి నదికి హారతి ఇస్తున్న అర్చకులు

మహదేవపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సప్తాదాస్సాగరం యాంతి.. గోదావరి నమోస్తుతే.. త్రయంబకంలో పుట్టి పుణ్య స్నానాలతో పాపాలను హరించే మహాతల్లి గోదావరి.. గోదావరిలో కార్తీకమాసం స్నానాలు ప్రత్యేక మైనవి. నది స్నానం ప్రత్యేకమైనది.. అందులో త్రివేణి సంగమ ప్రాంతంలో స్నానమాచరిస్తే పాపాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. గోదావరి హారతి చేస్తే ఎన్నో జన్మల పుణ్య ఫలం లభిస్తుందని , కార్తీక మాసంలో నదీ స్నానం ఎంతో మేలు చేస్తుందని పురోహితులు చెబుతున్నారు.

మూడు నదుల కలయిక..

కాళేశ్వరంలో గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదుల సంగమం ఉంటుంది. గోదావరి అంటే గోహత్యా పాతకాన్ని దూరం చేసిన నది అని పేరు. గౌతమ మహర్షి తాను పొందిన వర ప్రభావంతో దేశమంతా క్షామం వచ్చి తిండి దొరకని సమయంలో ఎంతో మందికి అన్నదానం చేసేవాడు. దీనిని చూసి ఓర్వలేని కొందరు మాయ గోవుని గౌతముడి పొలంలోకి పంపించారు. దాన్ని బయటకు తోలడానికి ఆయన ఒక గరిక విసిరాడు. వెంటనే గోవు మరణించింది. పండితులంతా గౌతముని గోహత్యా పాతకాన్ని చూసి గంగానదిని తీసుకుని తెచ్చి ఈ ప్రాంతాన్ని జలమయం చేస్తే పాతకం పోతుందని సూచించారు. గౌతముడు శివుడి గురించి తపస్సు చేసి నాసికా త్రయంబకం నుంచి తీసుకొచ్చాడు. అలా బయలుదేరిన గోదావరి మంజీర, మాండవి, ప్రాణహిత, ఇంద్రావతి, శబరి ఉప నదులను తనలో ఐక్యం చేసుకుని సప్త చీలికలుగా మారి సముద్రంలో కలుస్తోంది. కాళేశ్వరంలో తన తీరంలో ముక్తీశ్వరుడిగా స్వయంభువుగా వెలసి భక్తులకు ముక్తి కలిగించాలని గోదావరి శివుడి గురించి తపస్సు చేసి సాధించింది. భక్తులు స్నానాలు, దానాలు, పిండ ప్రదా నాలు చేసి పునీతులవడానికి వీలు కల్పించింది. కాళేశ్వ రంలో అష్ట తీరాలతో త్రివేణి సంగమంగా విరా జిల్లుతోంది.

గోదావరి హారతి ప్రత్యేకం..

త్రివేణి సంగమం ఒడ్డును కాళేశ్వరుడికి కార్తీక మాసం అంటే ఎంతో ప్రీతికరం.. నదీ స్నానం ఆచరించి భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ప్రతీ పౌర్ణమి నాడు, ప్రత్యేక రోజుల్లో అఖండ గోదావరి హారతి నిర్వహిస్తుంటారు. అలహాబాద్ తర్వాత త్రివేణి సంగ మంలో కొలువైన క్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వరస్వామి క్షేత్రం. ఈ క్షేత్రం దగ్గర ఉన్న నదిని అమ్మవారిగా పూజిస్తారు.

సాయంకాలం నదీ హారతి ఇస్తారు.. అంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన పాపాలు పోగొట్టుకోవడానికి గోదావరి నదీ స్నానాలు చేస్తారని నానుడి. గోదావరి మాతకు చీర, సారెతో పాటు ప్రదోషకాలం హారతి ఇవ్వడం చాలా గొప్ప ఆవిష్కరణ అంశమని పురోహితులు తెలుపుతున్నారు.

కార్తీక మాసంలో నది స్నానం మేలు



ఫణీంద్రశర్మ, ముఖ్య అర్చకుడు, ముక్తీశరస్వామి దేవస్థానం

కార్తీక మాసంలో గోదావరి స్నానం ఎంతో మేలు.. అన్ని పంటలు.. పూలు.. పండ్లు.. ఇతర ఆకులు వరదీ నీటి ప్రవాహం ద్వారా గోదావరిలోకి కొట్టుకు వస్తాయి.. ఈ క్రమంలో నదీ నీళ్ల ఔషధంలా మారుతాయి.. నదీ స్నానం పుణ్యంతో పాటు పాపాలు తొలగుతాయి.. త్రివేణి సంగమంలో గోదావరి స్నానం మరింత మేలు చేకూరుస్తుంది.

భక్తుల కోర్కెలు నెరవేరుతాయి..



శరత్‌శర్మ, కాళేశ్వరాలయ అర్చకుడు

గోదావరి నది స్నానం చేస్తే సమస్త పాపాలు పోతాయి. భక్తుల కోర్కెలు నెరవేరుతాయి. పంచ భూతాల్లో ఒకటైన నీటిని ప్రకృతిని పూజించడం సనాతన ధర్మం గొప్పదనం. సమస్త ప్రాణకోటికి ప్రాణాధారమైన నదికి ప్రతీ పౌర్ణమి, కార్తీక మాసంలో విశేషంగా శుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ప్రతీ రోజు హారతి ఇవ్వడం జరుగుతుంది.

పత్తి పలు విధాలా మేలు

» కాటన్‌తో దుస్తుల తయారీ » గింజలతో ఆయిల్ తయారీ » పశువుల దాణాగా వ్యర్థాలు

వరంగల్ వ్యవసాయం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణాలో పత్తి ప్రధాన వాణిజ్య పంట. పత్తి నుంచి దుస్తులు తయారు చేస్తారని అందరికీ తెలుసు కానీ.. పత్తి గింజల నుంచి నాణ్యమైన నూనెను తీస్తారని, నూనె నుంచి వచ్చిన వ్యర్థాన్ని పశువులకు దాణాగా వాడతారని ఎంతమందికి తెలుసు ? పత్తి పలు విధాలుగా ఉపయోగపడుతుందన్న విషయాన్ని తెలుసుకుందాం...

తెలంగాణాలో పత్తి సాగు అధికం

తెలంగాణలో ప్రధాన పారిశ్రామిక పంట పత్తి. ఉమ్మడి పది జిల్లాలో 60 శాతం కంటె ఎక్కువ మంది రైతుల జీవనాధారంగా పండించే పంట పత్తి. పత్తి నుంచి దారం, దారం నుంచి బట్టల తయారీ, గింజల నుంచి ఆయిల్ తీసే మిల్లులు ఇక్కడ లేవు. కష్టపడి పంట పండించి ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతులది. దీంతో ఇక్కడి రైతులు నష్టపోతున్నారు. ఇతర రాష్ట్రాల వ్యాపారులు ఆయిల్ మిల్లులు, టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేసుకుని కోట్లు గడిస్తున్నారు.

రాష్ట్రంలో సాల్వెంట్ మిల్లు

తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో ఏకైక సాల్వెంట్ మిల్లు ఒకటి ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో 18 వరకు ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. సాల్వెంట్ అయిల్ మిల్లులు టెక్స్‌టైల్ పార్కులు లేకపోవడంతో జిన్నింగ్ మిల్లుల నుంచి బయటకు వచ్చిన గింజలను బస్తాల్లో ప్యాక్ చేసి వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు అమ్ముతుంటారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాలతో వరంగల్‌లో నలుగురు పత్తి గింజల సాల్వెంట్ లైవ్ అయిల్ మిల్లుల ఏర్పాటుకు ముందుకు వచ్చినట్లు సమాచారం.

క్వింటాల్ పత్తిలో 66 కిలోలు గింజలే..

రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని వ్యాపారులు టీఎంసీ మిల్లుల ద్వారా జిన్నింగ్ చేసి బెయిళ్లు తయారు చేస్తారు. క్వింటాల్ పత్తిని జిన్నింగ్ చేస్తే అందులో 60 నుంచి 66 కిలోల (మూడోవంతు) గింజలు కన్వేయర్ ద్వారా బయటకు వస్తాయి. పత్తి(దూది) ఒక వైపు వెళుతుంది. ఆ దూదిని బేయిళ్లుగా తయారు చేస్తారు.

సాల్వెంట్ మిల్లులో నూనె తయారీ

జిన్నింగ్ మిలుల్ల నుంచి వచ్చిన గింజల(సీడ్స్)ను సాల్వెంట్ ఆయిల్ మిల్లుల ద్వారా నూనెను తీస్తారు. క్వింటాల్ గింజలకు మామూలు మిల్లులో 8 నుంచి 12 కిలోల నూనె తయారవుతుంది. సాల్వెంట్ అయిల్ మిల్లులో మాత్రం 15 కిలోల నాణ్యమైన నూనె తయారవుతుంది. పత్తి నుంచి తయారయ్యే నూనె పామాయిల్ నూనె కంటే నాణ్యమైనదని వ్యాపారులు చెబుతున్నారు. పత్తి నూనెను పలు నూనెలతో మిక్సింగ్ చేస్తున్నట్లు సమాచారం. పత్తి నూనెను ఎక్కువగా హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, పంజాబ్‌రాష్ట్రాల్లో వినియోగిస్తారు. మొత్తం పత్తి గింజల్లో 90 శాతం నూనె తయారీకే వినియోగిస్తారు. పది శాతం మాత్రం పైన తెలిపి రాష్ట్రాల్లో పశువుల దాణాకు వినియోగిస్తున్నారు. ఈ నూనెను ఎక్కువగా కేక్‌ల తయారీ, ఫిషరీష్ ఫ్యాక్టరీల్లో వాడుతున్నారు.

ఆయిల్ వేస్టేజ్.. పశువుల దాణా..

పత్తి గింజల నుంచి నూనె తీసిన తర్వాత వచ్చే పిప్పిని (వేస్టేజ్) పైన తెలిపిన రాష్ట్రాలో పశువుల దాణాగా వాడుతున్నారు. అందుకే ఆయా రాష్ట్రాల్లోని పశువులు మన రాష్ట్రంలోని పశువుల కన్నా ఎక్కువగా పాలు ఇస్తాయి. పత్తి గింజల వ్యర్థాన్ని చేపల పెంపకంలో దాణాగా వినియోగిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.


ఏనుమాముల మార్కెట్‌కు రైతులు అమ్మకానికి తెచ్చిన పత్తి

సంక్షిప్త వార్తలు

'గిరిజన సమ్మేళనాన్ని సక్సెస్ చేయండి'

కురవి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మంలో ఈనెల 5వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోతు కిషన్‌నాయక్ కోరారు. లింగ్యాతండాలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బానోత్ దేవానాయక్, దారవత్ తిరుపతినాయక్, శ్రీరాములునాయక్, రాజునాయక్, అచ్చమ్మ, కవిత పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు

కురవి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం తొలి ఆదివారం మంచిరోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వాహన పూజలు, అర్చనలు చేయించుకున్నారు. దీనికి తోడు కల్యాణాలు, అనేక శుభకార్యాలు ఉండడంతో భక్తులు పెద్దసంఖ్యలో వీరభద్రస్వామిని దర్శించుకున్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

కేసముద్రం, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): ధన్నసరి అటవీ పరిశోధన కేంద్రంలోని ఉసిరి వనంలో ఆదివారం మహబూబాబాద్ శ్రీమహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా మానుకోటకు చెందిన 108 ఆర్యవైశ్య జంటలు వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతానికి ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఉమ దంపతులు హాజరై పూజలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు శ్రీరంగం వెంకటనాగేశ్వర్ రావు, రామారావు, సోమ శ్రీనివాస్, రాంబాబు, మదూరు దినేష్ పాల్గొన్నారు.

కొత్తగా కొలువుల వచ్చిన ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగులను సన్మానిస్తున్న ఎన్‌జీఎఫ్ సంస్థ సభ్యులు

నెల్లికుదురు, నవంబరు3(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణకొత్తపెల్లిలో నూతనంగా కొలువు సాధించిన ఉద్యోగులకు, మెరిట్ విద్యార్థులకు న్యూ జనరేషన్ ఆఫ్ బీకేపల్లి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ యుతత ఉద్యోగం సాధించడానికి కృషిచేయాలని, భవిష్యత్ వైపు బాటలు వేయాలన్నారు. సంస్థ అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్, టి.శ్రీహరి, ఖాసీం, మహిపాల్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

రైతులకు చివరి కష్టాలు

- తొర్రూరు మండలంలో కోతలు షురూ
- జాడలేని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ఫత్తేపురంలో వరికోత కోస్తున్న మిషన్

తొర్రూరు రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పొలం నాటు వేసిననాటి నుంచి వరి కోతల వరకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. వానాకాలం ఆరంభంలో వర్షాలు సరిగా కురియకపోవడం, బావులు, బోర్ల కింద కొద్దిపాటి నీటితో పంటలు సాగు చేయడంతో అవి ఇప్పుడు కోతకు వచ్చాయి. దీంతో రైతులు వరి కోతలను మిషన్లతో ప్రారంభించారు.

తొర్రూరు మండలంలో వానాకాలంలో 18 వేల ఎకరాల్లో వరి, 7,300 ఎకరాల పత్తి సాగు చేశారు. గత నెలలో అకాలవర్షాలు కురువడంతో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. ప్రస్తుతం మండలంలో వరి కోతలు, పత్తిపంట ఏరివేత ఒక్కేసారి కావడంతో కూలీల కొరతతో కూలీల రేట్లు అధికంగా పెరిగాయి. పత్తి తీయబోతే రూ.250 నుంచి రూ.300 ఉండగా కూలీల కొరత ఏర్పడడంతో రైతులు వరి కోత యంత్రాలను ఆశ్రయిస్తే ధరలు భారీగానే ఉంటున్నాయని వెల్లడిస్తున్నారు. వరి కోత యంత్రం గం టకు రూ.2,200 అడుగుతుండగా, వర్షాకాలం కావడంతో పొలందిగబాటుకు గురవుతోందని చైన్‌సిస్టమ్ యంత్రాలతో కోయిస్తే రూ.3,500 నుంచి రూ.4వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎకరం పొలం సాగు చేసినప్పటి నుంచి కోతకోసే వరకు రూ.30 వేల వరకు ఖర్చు వస్తుంది. రైతులకు ఏమి మిగలడంలేదని, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని దిగాలు చెందుతున్నారు. ఇప్పటికే మండలంలోని అమ్మాపురం, సోమారం, ఫత్తేపురం, పోలేపల్లి, వెల్లికట్టె తదితర గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి.

ప్రారంభం కాని కొనుగోలు సెంటర్లు..

రైతు పండించిన పంటలను విక్రయించుకోవడానికి కోతలు ప్రారంభానికిముందే గతంలో అక్టోబరు చివరి వారంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. తొర్రూరు మండలంలో విస్తారంగా కోతలు ప్రారంభమైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించుకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రూ.500 బోనస్ ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

డొనుక ఉప్పలయ్య, రైతు, అమ్మాపురం



ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించుకోవాల్సిన పరిస్థితి. కోతలు ప్రారంభమై వారం రోజులు అవుతున్నా ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం ఇస్తానన్న రూ.500 బోనస్ ఇవ్వాలి.



హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని పరామర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డికి ముఖ్యమంత్రి పరామర్శ

తొర్రూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల తొర్రూరులో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయి చికిత్స పొందుతున్న నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని ఆమె స్వగృహంలో పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకుని ప్రజల మధ్య ఉంటూ, ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు పాటు పడాలని కోరారు. సీఎం వెంట పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఉన్నారు.

పోరాటాలతోనే మెస్‌చార్జీల పెంపు : కేవీపీఎస్



కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు

మహబూబాబాద్ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్), విద్యార్థి సంఘాల దశల వారీగా సాగించిన పోరాట ఫలితంగానే రాష్ట్రప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు అన్నారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం జిన్నలచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ ప్రీమెట్రిక్‌లో మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు రూ.380, ఎనిమిదవ తరగతి నుంచి 10తరగతి విద్యార్థులకు రూ.440, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.600 మెస్ చార్జీలు పెరిగాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై కేవీపీఎస్, విద్యార్థి సంఘాల నిరంతరం పోరాటాలు సాగించడం ద్వారా రాష్ట్రప్రభుత్వం దిగి వచ్చి మెస్‌చార్జీలను పెంచిందన్నారు. మెస్ చార్జీలు పెంచి విద్యాభ్యున్నతికి తోడ్పాడునందించిన కాంగ్రెస్ పభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, మందుల మహేందర్, మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

వర్గీకరణ అమలు కాకుండా అన్యాయం చేస్తున్నారు

- ఎమ్మెస్పీ జాతీయ కార్యదర్శి మంద కుమార్‌మాదిగ



మాట్లాడుతున్న మంద కుమార్ మాదిగ

నెహ్రూసెంటర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు కాకముందే తెలంగాణలో అమలు చేస్తామని చెప్పి, అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్మెస్పీ) జాతీయ కార్యదర్శి మందకుమార్ మాదిగ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నూతన మండల కమిటీల నిర్మాణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణను చేస్తామని చెబుతూనే మాలల ఒత్తిడికి తలొగ్గి కాలయాపన చేస్తుందని ఆరోపించారు. తక్షణమే వర్గీకరణను తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య, పాశం సాంబయ్య, పోలెపాక ఎల్లయ్య, ప్రవీణ్, రజియా, రేణుక, మణేమ్మ, శ్రీను, సంజీవ, సతీష్, సోమయ్య, అరుణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐని ఆదరించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి



సమావేశంలో మాట్లాడుతున్న విజయసారథి

మహబూబాబాద్ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ని ఆదరించి, గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. మహబూబాబాద్ వీరభవన్‌లో సీపీఐ పట్టణ కౌన్సిల్ సమావేశాన్ని రేషపల్లి నవీన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపల్ ఎన్నికల్లో ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే సీపీఐకి అండగా నిలవాలన్నారు. ముఖ్యంగా మానుకోట మునిసిపాలిటీలో సమస్యలపై అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి ఉద్యమించే సీపీఐని ఆదరించాలని కోరారు. వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడవాడలా నిర్వహించాన్నారు. మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి, పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, కేదాసు రమేష్, పుచ్చకాయల చిరంజీవి, జలగం ప్రవీణ్ పాల్గొన్నారు.

'అమరుల ఆశయ సాధన కోసం పోరాడుదాం'

కొత్తగూడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పేదల రాజ్యం కోసం సాగిన మహత్తర విప్లవ పోరాటంలో అశువులు బాసిన అమరుల ఆశయసాధనకు పోరాడుదామనిసీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఓటాయి, కోనాపురం, గుండం, ముస్మి, లడాయిగడ్డ, రామన్నగూడెం, పొగుళ్లపల్లి, పోలారం, కార్లాయి, కొత్తగూడలో ఆదివారం అమరవీరుల స్థూపాలపై జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పేద ప్రజలకు భూమి కావాలని, పని కావాలని, దేశంలో సమసమాజం ఏర్పడాలనే లక్ష్యంతో పోరాడి ఎందరో వారి ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. జిల్లా నాయకుడు పూనెం ప్రభాకర్, నాయకులు ల్యాదెళ్ల రాజు, కంగాల పాపన్న, రాజబోయిన రాజు, గొంది సమ్మన్న, పుష్పనీల, మహేష్, రాజు, సోమ్లా పాల్గొన్నారు.

ఒక్క పూట బడుల నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : కులగణన కోసం ఒక్కపూట బడుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి, టీచర్లకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసగిస్తుందని ఆరోపించారు. పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పి, వాటి ఉనికి లేకుండా చేసేందుకు సమీకృత గురుకులాలను ఏర్పాటు చేసుచేయాలన్నారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వైద్యఖర్చుల బిల్లుల, భవిష్యనిధి నుంచి రుణం తీసుకునే బిల్లులు, సరెండర్ బిల్లులు వంటి బిల్లులను మంజూరు చేయాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కులగణనలో బడుల నిర్వహణకు ఇబ్బందులులేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వెతకాలని పేర్కొన్నారు. నాయకులు ఐలయ్య, బొల్లం శ్రీనివాస్, సైదుల్‌పాషా, రమేష్, సువర్ణ, సాంబయ్య, చీకటి ఉపేందర్ పాల్గొన్నారు.

327 యూనియన్ తొర్రూరు డివిజన్ కమిటీ ఎన్నిక

హనుమకొండ టౌన్, నవంబర్3 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు సంఘం 327 యూనియన్ తొర్రూరుడివిజన్ సర్వసభ్య సమావేశం ఆదివారం హనుమకొండలోని పల్లా రవీందర్‌రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడుమహేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి తులసీరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.భోజాలు, కార్యదర్శిగా ధరావత్ సికిందర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా జి.కిషన్, పి.నాగరాజు, అడిషినల్ సెక్రటరీగా ఎం.మునిప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్స్‌గా సైదులు, ప్రవీణ్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా సతీష్, సురేశ్, ఆఫీస్ సెక్రటరీగా సునిల్‌కుమార్, కోశాధికారిగా రవికుమార్‌ను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయులకు కులగణన విధులు సరికాదు

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతారెడ్డి

తొర్రూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్వతారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం అన్నారు. ఆదివారం తొర్రూరులోని బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో ప్రాథమిక పాఠశాల్లోని ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం వల్ల నష్టం జరుగుతుందని, వారికి డూటీలు వేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఎస్ ఉపాధ్యాయులతో పాటు హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వామ్యం చేసి పాఠశాలల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఏ బకాయిలు విడుదల చేసి పెండింగ్ బిల్స్, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర జాక్టో నిర్ణయం మేరకు ఎస్టీయూ పనిచేస్తుందని, ఉపాధ్యాయుల వేతన, ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, జీపీఎఫ్ బిల్లులు సైతం పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉపాధ్యాయులకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మొదటి సారి తొర్రూరుకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి, ఉపాధ్యాయులు యాకూబ్ రెడ్డి, చంద్రప్రకాశ్, శ్రీనివాస్, కుమార్, రవి పాల్గొన్నారు.



పడమటిగూడెంలో పత్తి కొనుగోలును ప్రారంభిస్తున్న రాంచంద్రునాయక్

రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

- ప్రభుత్వవిప్ రాంచంద్రునాయక్

నర్సింహులపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు మద్దతు ధర కోసమే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వవిప్ రాంచంద్రునాయక్ అన్నారు. పడమటిగూడెం సమీపంలోని బాలాజీ కాట్‌స్పిన్ ఇండస్ట్రీ కంపెనీలో ఆదివారం సీసీఐ పత్తి కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధర లభిస్తుందన్నారు. 8 శాతం తేమ ఉంటే రూ.7,521, 9 శాతానికి రూ. 7,445, 10 శాతం తేమ ఉంటే రూ.7,370, 12 శాతం ఉంటే రూ.7220 ధర లభిస్తుందన్నారు. దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు, మరిపెడ, నెల్లికుదురు, సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలాల పత్తి రైతులకు ఈ కాటన్ మిల్లు అందుబాటులో ఉంటుందన్నారు. తొర్రూరు మార్కెట్ కార్యదర్శి నిరంజన్, సీసీఐ సీపీవో విజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జినుకల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి, మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్, తొర్రూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భట్టునాయక్, కాంగ్రెస్ యువజన నాయకులు చిర్ర సతీష్, మార్కెట్ డీఈవో గుజి వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం

తొర్రూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రులులేని అనాథ పిల్లలను, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల పిల్లలను వసతి, ఉచిత విద్యను అందించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరులోని వందేమాతరం ఫౌండేషన్ కలాం 100 పిల్లల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దాతల సాకారంతో సుమారు 400 మంది విద్యార్థులకు దుప్పట్లు, సబ్బులు, పెన్సిల్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎంఈవోలు బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రవీందర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకు ఉద్యమిద్దాం

మహబూబాబాద్ రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న అన్నారు. మహబూబాబాద్ మండలం బోడగుట్టతండ, రంగశాయిపేట గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. భూమికోసం.. భుక్తికోసం.. పీడిత ప్రజల విముక్తి కోసం దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ఎంతోమంది అసువులు బాసారని చెప్పారు. వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా సమావేశాల్లో గుజ్జు దేవేందర్, శ్రీశైలం, బాలమల్లు, సామ పాపయ్య, భట్టు చైతన్య, లింగయ్య, శ్రీను, లింగమల్లు, మల్లేష్, రమేష్, వినోద్, వెంకన్న, సోమిరెడ్డి, బిక్షం, కోటేష్ పాల్గొన్నారు.

'కార్పొరేట్ శక్తులకు దేశ సంపద దోచిపెడుతున్న మోదీ'

తొర్రూరు రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ శక్తులకు కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుర్తూర్‌లో బొల్లం మమత, మర్క సాంబయ్య అధ్యక్షతన వై.వెంకటయ్య నగర్‌లో పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మ ప్రాంగణంలో మండల ఐదో మహాసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, గునుగంటి మోహన్, మండల కార్యదర్శి యాకూబ్, డొనక దర్గయ్య, సోమిరెడ్డిరెడ్డి, నారాయణ, తిలక్‌బాబు, నక్క సైదులు, స్వామి, శ్రీను, యాకయ్య వెంకట్ రెడ్డి, సరోజన, ఎల్లమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధిపై మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య

కొత్తగూడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధిపై మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య పేర్కొన్నారు. మండలంలోని ఓటాయిలో రూ.20 లక్షల ఐటీడీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి. మాజీవైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, గ్రామ కమిటీ నాయకులు పెండ్యాల సారంగపాణి, రాంచందర్, గట్టి రాములు, రామారావు, కోటిలింగం, మహేందర్ పాల్గొన్నారు.



ఓటాయిలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న వజ్జ సారయ్య



సమ్మేళనంలో పాల్గొన్న 1998-99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కురవి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కురవి జడ్పీహెచ్‌ఎస్‌లో 1998-99 సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాడు చదువులు చెప్పిన ఉపాధ్యాయులు మందుల శ్రీరాములు, జానకిరాములు, ఓ.వెంకటయ్య, వీరయ్యను ఘనంగా సత్కరించారు. పదో తరగతిలో తాము కూర్చున్న బెంచీల్లోనే కూర్చుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు బెడద రాజు, బాదె వెంకన్న, వేమిశెట్టి సంతోష్, మోటపోతుల వీరన్న, కల్లెపు కృష్ణ, గుండెబోయిన చిన్నా, తరాల రాజు, బండి రాజు, ఇస్మాయిల్, వంగేటి ప్రకాష్, అర్చన, జమున తదితరులు పాల్గొన్నారు.

'సర్వేలో బంజారాలు పాల్గొనాలి'

గార్ల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వేలో బంజార సోదరులు పాల్గొని, జాతి అభ్యున్నతి పాటుపడాలని ఎల్‌హెచ్‌పీహెచ్ జిల్లా నాయకుడు గంగావత్ అశోక్‌నాయక్ కోరారు. ఆదివారం గార్లలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో పాల్గొని, మాట్లాడారు. గంగావత్‌మహేష్‌నాయక్, భూక్యా వీరన్ననాయక్, కిరణ్ నాయక్, రాము నాయక్, సపదేశ్‌నాయక్ పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

గార్ల నవంబరు3 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో రైతు వేదిక మందిరంలో సోమవారం జరిగే సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుటుంబ సర్వే సమావేశాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో మంగమ్మ ఆదివారం ఒక ప్రకటలనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పైనతెలిపిన అంశాలపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు జరిగే సమావేశంలో సకాలంలో హాజరు కావాలన్నారు. ఈ సమావేవంలో తహసీల్దార్ కె.రవీందర్, ఏపీఎం, ఎంపీవో, ఎంఈవో పాల్గొటారని తెలిపారు.

మజ్దూర్ యూనియన్‌ను గెలిపించాలి

- డివిజనల్ సెక్రటరీ రవీందర్

డోర్నకల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : డిసెంబర్‌లో జరిగే రైల్వే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్‌కు మద్దతు ఇచ్చి గెలిపించాలని మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ రవీందర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఇటీవల మృతి చెందిన రైల్వేరిటైర్డ్ ఉద్యోగి వాంకుడోతు ఈర్య కుటుంబ సభ్యులను ఆయన యూనియన్ నాయకులతో కలిసి పరామర్శించారు. మజ్దూర్ యూనియన్ రైల్వే కార్మికుల సంక్షేమానికి ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించి సమస్యలను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. కార్మికుల పక్షాన పోరాడే సంఘం మజ్దూర్ యూనియన్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్రాంచ్ సెక్రటరీ అంజియాదవ్, వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ యుగంధర్, డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్, వైస్ చైర్మన్‌సుందరయ్య, నాయకులు నాగేశు, బాలాజీ, కరణ్‌సింగ్, శ్రీనివాస్, నవజీవన్, శ్రీనివాస్, రమేష్‌బాబు, సునీల్, రాములు, సీఎస్‌కె.యాదవ్, కె.శ్రీనివాస్, బెజవాడ కృష్ణ, అమర్‌సింగ్, హన్మంతు, సాయిసాగర్, రమేష్ పాల్గొన్నారు.

రెండు నెలలుగా.. 'సర్వర్ డౌన్'

(5వ పేజీ తరువాయి)

వారి పిల్లలకు పథకం అమలు కోసం దరఖాస్తు చేసుకునేందుకు కార్మిక శాఖ కార్యాలయానికి వెళితే పోర్టల్ బంద్ ఉందని సమాధానం వస్తోంది. ఇదిలా ఉండగా భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డు కాలపరిమితి ముగిసిన వారికి ఏదైనా ప్రమాదం జరిగితే కార్డు రెన్యూవల్ కాకపోవడంతో పరిహారం పొందే అవకాశం కూడా కోల్పోనున్నారు. వేలాది మంది దరఖాస్తుదారులు వివిధ రకాల పథకాల కోసం దరఖాస్తు చేసుకొని పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. రెండు నెలలైనా పోర్టల్‌ను పునరుద్ధరించకపోవడంపై కార్మిక సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్మికశాఖ నిధులను ఇతర అవసరాలకు వాడుకొని పోర్టల్‌ను కావాలనే నిలిపివేసినట్లు కార్మిక సంఘాల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికశాఖ పోర్టల్‌ను వెంటనే ప్రారంభించి పథకాలను అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.